

నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

31 శనివారం అక్టోబర్ 2026 పేజీలు: 3

కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కుమారుడి వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే బాలు నాయక్



డిండి, అక్టోబర్ 30 – సత్యనిష్ఠ ప్రతినిధి: డిండి మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కమిశెట్టి జంగయ్య గారి కుమారుడు శివ – శిరీషల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దొంతినేని వెంకటేశ్వర్ రావు, వద్య శ్రీను నాయక్, నక్క వెంకటయ్య యాదవ్, ఎలిమినేటి బాలయ్య, జంతుకల వెంకటయ్య, పొనుగోటి మనోహర్ రావు, గోరంట్ల సైదులు, పొనుగోటి శ్రీనివాస రావు, నక్క మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో పార్టీలకతీతంగా అభివృద్ధి

- **మేయర్ బుర్రి చైతన్యసాగర్ రోడ్డులో ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు శంకుస్థాపన**

నల్గొండ, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి: నల్లగొండ కార్పొరేషన్‌లో అన్ని డివిజన్లలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నామని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో సాగర్ రోడ్డులో వైయస్సార్ విగ్రహం నుంచి చర్లగౌరారం వరకు 3.5 కి.మీ ఆరు లైన్ల రోడ్డుకు శుక్రవారం శంకు స్థాపన చేశామని, ప్రమాదాల నివారణ కు డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, ఆర్ అండ్ బి నుంచి రూ.20 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. పానగల్ ఛాయా



సోమేశ్వరాలయానికి రూ.20 కోట్లు, డీఈఓ ఆఫీస్ వరకు రోడ్డు, బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ గుట్టలకు ఘాట్ రోడ్డుతో స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు.మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రూ.2,000 కోట్లతో అభివృద్ధి జరుగుతుందని, ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ కౌన్సిలర్లు గుండబోయిన వెంకన్న యాదవ్, మామిడి కార్తీక్, రేగట్ట లింగస్వామి గౌడ్, ఇటికాల శ్రీనివాస్, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, వజ్జ రమేష్ యాదవ్, ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య, దీప్లా నాయక్, పిల్లి కృష్ణంరాజు, సట్టు శంకర్, జూలకంటి శ్రీనివాస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్ల యువతికి మెదడు పక్షవాతం- యశోదా వైద్యుల చికిత్సతో ప్రాణం నిలబడింది

నల్లగొండ, అక్టోబర్ 30–సత్యనిష్ఠ ప్రతినిధి: మలక్ పేట యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు మరో అద్భుతాన్ని సాధించారు. మాట రాకపోవడం, కుడి చెయ్యి, కాలు కదలకపోవడంతో తీవ్ర పరిస్థితిలో వచ్చిన 20 ఏళ్ల యువతిని ప్రాణాపాయం నుండి కాపాడారు. వైద్యులు పరీక్షించగా మెదడులో రక్తం గడ్డకట్టి పక్షవాతం వచ్చిందని తేలింది. మెదడులో వాపు వల్ల మెదడు 5 మిల్లీ మీటర్లు పక్కకు జరిగింది. వెంటనే ప్రత్యేక విభాగంలో ఉంచి ఆపరేషన్ లేకుండా మందులతో నే చికిత్స చేశారు.అదే సమయంలో రక్తంలో లవణాలు తగ్గడం, బీపీ ఎక్కువగా ఉండటం గమనించి మెదడు, గుండె, కిడ్నీ, హార్మోన్ల నిపుణులందరూ కలిసి చికిత్స అందించారు.చిన్న వయసులో పక్షవాతం వచ్చినప్పుడు ఇతర ఆరోగ్య సమస్యలను కూడా



చూడాలని డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్, ఇలాంటి సమస్యల్లో మరిన్ని పరీక్షలు అవసరమని డాక్టర్ జయాదిత్య ఘోష్, ఆపరేషన్ లేకుండా మందులతో చికిత్స చేయవచ్చని డాక్టర్ గేయానంద్ సుధీర్ చెప్పారు.చికిత్స తర్వాత యువతి ఆరోగ్యం మెరుగుపడటంతో ఇంటికి పంపించారు. అన్ని విభాగాల వైద్యులు కలిసి క్లిష్టమైన కేసులకు చికిత్స అందిస్తున్నామని యశోదా ఆసుపత్రి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ చిదుర తెలిపారు. ఒంట్లో ఒకవైపు బలహీనత, మాట రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి రావాలని సూచించారు.

నాగార్జునసాగర్ చిన్నారుల కూచిపూడి నృత్యం అదరహో

జాతీయ బాలభవన్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్న తిల్లాన ప్రదర్శన

న్యూఢిల్లీ / నాగార్జునసాగర్, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి:బాలల దినోత్సవం సందర్భంగా 30 అక్టోబర్ నుండి 1 నవంబర్ 2026 వరకు జాతీయ బాల భవన్, న్యూఢిల్లీలో జరుగుతున్న బాలల సభ మరియు సమైక్యతా శిబిరంలో నాగార్జునసాగర్ బాలభవన్ చిన్నారుల నృత్యం ఆకట్టుకుంది.తేది 30-10-2026న నాగార్జునసాగర్ బాలభవన్ తరపున జి. సిరి, కె. నాధప్రియ, టి. అక్షిత సాయి, కె. రీతిక లు చేసిన తిల్లాన



కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించిందని బాలభవన్ పర్యవేక్షకులు పాలబిందెల బాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా జాతీయ బాలభవన్ సంచాలకులు శ్రీమతి ముక్తా అగర్వాల్ మరియు ఉప సంచాలకులు గుప్తా అగర్వాల్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ శిబిరం ఇతివృత్తం "వారసత్వం నుండి అభివృద్ధి చెందిన భారతం" గా నిర్వహిస్తున్నారు.

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహణ

నేలకొండపల్లి మండలం సింగిరెడ్డిపాలెంలో నల్ల గ్రానైట్ గని విచారణ



ఖమ్మం, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి:ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సింగిరెడ్డిపాలెం గ్రామంలో ప్రతిపాదిత నల్ల గ్రానైట్ గనికి సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించారు.శ్రీ బైరు సాయి కృష్ణ సంస్థకు చెందిన ఈ గనికి సంబంధించి అధికారులు ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు, ప్రజలు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

- **పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అమ్ముకుంటున్న రేషన్ డీలర్ ని శాశ్వతంగా తొలగించాలి: ధీరావత్ శ్రీను నాయక్**

సత్యనిష్ఠ,మిర్యాలగూడ, అక్టోబర్ 30: ఈరోజు మిర్యాలగూడకు వచ్చిన జిల్లా కలెక్టర్‌కి ఉగాది పత్రం ఇవ్వడం జరి గింది.కలెక్టర్‌తో ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ..పేదలకు అందాల్సిన రేషన్ సన్నబియ్యాన్ని పేదలకు ఇవ్వకుం డా దామరచర్ల మండలం తేట్టకుంట డీలర్ ను శాశ్వతంగా తొలగించాలని పేద ప్రజలకు అందుబాటులో ఉండే నూతన డీలర్ ను ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా రేషన్ బియ్యం తీసుకోవడానికి వచ్చిన మహిళలకు వయసులో ఉన్న పెద్ద వారికి కూడా గౌరవించకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం మీరు నాకు ఓటేశారా మీకు ఎందుకు నేను బియ్యం ఇవ్వాలి అని అందర్నీ బెదిరిస్తాడు.భార్య



డీలర్ అయితే భర్త పెత్తనం చెలాయిస్తాడు ఎప్పుడు సరిగా బియ్యం ఇయ్యడు మైనర్ ఐనటువంటి తన కొడుకు తోటి రెండు, మూడు రోజుల లో బియ్యం వస్తాయి అని చెప్తాడు ఆ తర్వాత బియ్యం అయిపోయినాయి మళ్ళీ వస్తే ఇస్తా లేకుంటే లేదని ఇలాంటి వారిని కఠినంగా చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తో చెప్పడం జరిగింది.కలెక్టర్ వెంటనే ఆర్డీవో తో మాట్లాడి వాస్తవాలునిజమైతే తొలగించాలని కలెక్టర్ మిర్యాలగూడ ఆర్డీవోకి ఆదేశాలు ఇచ్చారు.

ప్రజాప్రతినిధులుగా బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు అవకాశాలు కల్పించాలి

యువ విద్యావేత్త కాంపాటి ధనుంజయ



కోదాడ - అక్టోబర్ 30 (సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్రం తో పాటు గతంలో ఉమ్మడి మద్రాసు నుంచి చీలిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లోను సైతం ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కాంగ్రెస్ మరియు (బిఆర్ఎస్) టిఆర్ఎస్ రెండు పార్టీలు రెడ్డి సామాజిక వర్గం వారికే కేటాయించారు. ఆయా పార్టీలలో అనధిగా పని చేస్తున్న బీసీ, ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలలో ఒక్క అభ్యర్థి కూడా పోటీలో నిలబడగలిగే విద్యావంతులు లేరా ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అన్ని పదవులకు ఆయా బూర్జీవ పార్టీలకి అయితే రెడ్డి లేక పోతే కమ్మ (వెలమ), జెండాలు మోయడానికి మాత్రం దళిత బిడ్డలు, ఓట్లు వేయడానికి మాత్రం బీసీ, ఎస్సీ ఎస్టీలకు 80 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో అవకాశాలు రావడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో కంప్యూటర్ కాలంలో టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందిన, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్య వంతులు ఉన్నప్పటికీ నాటి నుండి నేటి వరకు వివక్షత జరుగుతూనే ఉంటుంది. ఓ సి బి సి ఎస్ సి ఎస్ టి అందరం మానవుల మీద అనే అనుమానం కలుగుతోందన్నారు. అందరం మనుషులేమే అయినప్పుడు అందరికీ అవకాశాలు ఎందుకు రావడం లేదు అనే సందేహం కలుగుతుంది, అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీపావళి కానుకగా పిఆర్సి జీవోలు విడుదల చేయాలి

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్



కోదాడ - అక్టోబర్ 30 (సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ నియోజకవర్గ పరిధి లోని నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రానికి చెందిన చెందిన, ఎన్ ఎస్ పి రిటైర్డ్ ఉద్యోగి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సీనియర్ సభ్యులు షేక్ ఇబ్రహీం, మరియు బృందావనపురం గ్రామస్తులు ఫ్యామిలీ పెన్షనర్ యర్రా అనసూర్యమ్మ గార్ల జన్మదినం సందర్భంగా వారి, వారి గృహాలను సందర్శించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియ జేయడ మైనది. ఈరోజు జన్మదినం జరుపు కుంటున్న నడిగూడెం మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు దీపావళి కానుకగా పి ఆర్ సి జీవోలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, మండల శాఖ కార్యదర్శి రావూరి బాలాజీ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దున్న అంజయ్య మరియు కుటుంబ సభ్యులు నారాయణరెడ్డి, కవితా రెడ్డి, వసంత బంధు మిత్రులు పాల్గొన్నారు.

బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

- **చట్టాలపై అవగాహన కలిగి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి**
- **ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్**



కోదాడ – అక్టోబర్ 30 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణం లోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహా రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి ఉమర్ మాట్లాడుతూ విద్యార్థులు పోక్సో చట్టం–2012పై అవగాహన కలిగి ఉండాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లను గుర్తించి అప్రమత్తంగా మెలగాలని సూచించారు. రాజ్యాంగం లోని ప్రాథమిక విధులు, చట్టాల ప్రాముఖ్యత ను విద్యార్థులకు తెలిపారు. గట్ల నరసింహారావు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని, తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందే అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, లాయర్లు సీతారామరాజు, కన్నన్ సాబ్, పెద్దబాబు, నవీన్ కుమార్, సామ, హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నడిగూడెం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి

బెల్లంకొండ సత్యనారాయణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



కోదాడ అక్టోబర్ 30 సత్యనిష్ఠ: కోదాడ నియోజకవర్గంతో పాటు నడిగూడెం మండ లాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సారి ఆల్ ఇండియా కిసాన్ మహాసభలు నల్గొండ పట్టణం లో వచ్చేనెల 15వ తారీకు నుండి 18 తారీకు వరకు జరుగు మహాసభల ప్రచారంలో భాగంగా ఈరోజు మండలంలోని కరివిరాల, చెన్న కేశవపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో వరి పత్తి మిరప పంటల రైతులు చాలీచాలని కరెంటుతో ఎలినోవా పరిస్థితుల వల్ల వర్షాలు లేక మెట్ట పంటలు వరి నాట్లు కొద్దిగా వేసుకుని ఉన్న సమయంలో తుపాను ప్రభావం వల్ల ఆ కాస్త ఉన్న పంటలు నష్ట పోయారని, నష్ట పోయిన పత్తి, వరి పంట, మిరప ఇతర పంటలు నష్ట పోయిన ప్రతి రైతుకి ఎగరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తీవ్ర కరువుతో ఉన్న మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం నేత ఎస్కే మస్తాన్, సిపిఎం మండల కమిటీ సభ్యుడు కేశగాని భద్రయ్య, కార్మిక సంఘం నాయకులు పుచ్చ అంజయ్య, రైతులు వెంకట్ రెడ్డి సతీష్ రెడ్డి, రామిరెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ జట్టు కోచ్, మేనేజర్లుగా నందిని, ధాత్రి

నల్లగొండ, అక్టోబర్ 30 – సత్యనిష్ఠ ప్రతినిధి: ఈనెల 31 నుండి నవంబర్ 2 వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే 48వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ జట్టుకు కోచ్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని త్రినిటీ హైస్కూల్ లో హ్యాండ్ బాల్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. నందినిని మరియు జట్టు మేనేజర్‌గా హాలియాలోని శ్రీకృష్ణ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో బీపీఈడీ చదువుతున్న పి.ధాత్రిని ఎంపిక చేసినట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు.వీరి ఎంపిక పట్ల త్రినిటీ హైస్కూల్ మరియు శ్రీకృష్ణ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ యాజమాన్యాలు, క్రీడాకారులు మరియు సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.



ఎస్. నందిని



పి.ధాత్రి

ఎస్ఐ ప్రాథమిక పరీక్ష వాయిదా వేయాలి: బీసీ ఐకాస డిమాండ్



హైదరాబాద్, అక్టోబర్ 30 – సత్యనిష్ఠ ప్రతినిధి: ఒకే రోజు రెండు కీలక పరీక్షలు నిర్వహించడం వల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, నవంబర్ 29న భారత న్యాయవాద మండలి ఆధ్వర్యంలో నిర్వహించే అఖిల భారత న్యాయవాద పరీక్షతో పాటు అదే రోజు ఉప నిరీక్షకుడి పరీక్షను నిర్వహించేందుకు నిర్ణయించడం పట్ల నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని వెనుకబడిన తరగతుల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర సమన్వయకర్త జాజుల లింగం గౌడ్ అన్నారు.ఈ రెండు పరీక్షలకు అర్హత కలిగిన అనేకమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, ఒకే రోజు రెండు పరీక్షలు ఉండటంతో అభ్యర్థులు ఏదో ఒక పరీక్షకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని, కావున ప్రభుత్వం, సంబంధిత పరీక్షల నిర్వహణ అధికారులు నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నవంబర్ 29న నిర్వహించనున్న ఉప నిరీక్షకుడి పరీక్షను వాయిదా వేసి, మరో తేదీని ప్రకటించాలని కోరారు.ఈ మేరకు ఈరోజు లక్డీకపూల్ లోని సంచాలకుడి కార్యాలయంలోని తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక మండలి కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి. రవి కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3న మెగా జాబ్ మేళాను విజయవంతం చేద్దాం

- **ఆచార్య కె.అంజిరెడ్డి, రిజిస్ట్రార్, ఎంజీ విశ్వవిద్యాలయం**



నల్లగొండ, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి:మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్ లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కె. అంజిరెడ్డి గారి చేతుల మీదుగా నవంబర్ 3న నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే మెగా ఉద్యోగ మేళాకు సంబంధించిన ప్రచార చిత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వేలాదిమంది నిరుద్యోగ విద్యార్థి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ఎస్.కె.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వివిధ కంపెనీలు పాల్గొంటున్న ఉద్యోగ మేళా ఇది ఒక చక్కటి అవకాశమని, ప్రతి ఒక్కరూ ఈ మెగా ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని అన్నారు.అర్హతలు ఉ వివరాలు:ఈ ఉద్యోగ మేళాకు పదవ తరగతి మరియు ఆపై స్థాయిలో ఉత్తీర్ణులైన మహిళలు, పురుషులు అందరూ అర్హులు. అభ్యర్థులు పదవ తరగతి జ్ఞాపిక నకలు, ఆధార్ నకలు తీసుకురావాలి.హైదరాబాద్ తుక్కుగూడలో గల ఫాక్స్ కాన్, ఓరియంట్, ప్రీమియర్ ఎనర్జీస్ కంపెనీలలో అసెంబ్లీ ఆపరేటర్ ఉద్యోగానికి మహిళలు మరియు పురుషులకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. నెలకు జీతం 19,288 రూపాయలతో పాటు వసతి భత్యం కింద 2,000 రూపాయలు మరియు హాజరు భత్యం కింద 1,500 రూపాయలు చెల్లిస్తారని తెలిపారు.హైదరాబాద్ కు దగ్గరగా ఉన్న మండలాల నుండి ఆయా కంపెనీలకు చేరుకోవడానికి బస్సు సౌకర్యం కూడా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు కె. ప్రశాంతి, డా. హైమావతి, నిర్వాహకులు పొట్టిపాక నాగరాజు, ఆవుల సంపత్ కుమార్, అజయ్, రమావత్ సతీష్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.వివరాలకు: 9182009732, 9640073743

ప్రతి జిల్లాలో 5 వేలకు తగ్గకుండా వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి

- **హామీలు అమలు చేయకుంటే సీఎం కొడంగల్‌లో డిపాజిట్ రాకుండా చేస్తాం:గిద్ది రాజేష్**



హైదరాబాద్,అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి:ప్రతి జిల్లాలో 5 వేలకు తగ్గకుండా వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్ది రాజేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ మహిళా సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వికలాంగుల డైరెక్టరేట్ ముట్టడిలో ఆయన మాట్లాడారు. 2023 ఎన్నికల్లో పెన్షన్ రూ.6 వేలకు పెంపు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, 2016 హక్కుల చట్టం అమలు, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ వంటి హామీలు ఇచ్చి మూడేళ్లయినా అమలు చేయలేదని విమర్శించారు.వెంటనే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని, వికలాంగుడినే కమిషనర్‌గా నియమించాలని కోరారు. హామీలు నెరవేర్చకుంటే కొడంగల్ నుంచే ఉద్యమం ఉధృతం చేసి సీఎంకు డిపాజిట్ దక్కకుండా చేస్తామని హెచ్చరించారు.

ఎల్ నినో ప్రభావంతో సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి:ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, అక్టోబర్ 30 – సత్యనిష్ఠ ప్రతినిధి: ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశించారు. శుక్రవారం మిషన్ భగీరథ వాటర్ సప్లై కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా పని చేయాలని స్పష్టం చేశారు.

దేవరకొండ గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం- సమగ్ర విచారణకు సమితి డిమాండ్



దేవరకొండ, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి: దేవరకొండ పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (బాలికలు)లో విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపుతోందని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రమావత్ శక్రు నాయక్ అన్నారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన ప్రధాన డిమాండ్లు:ఘటనపై పూర్తిస్థాయి నిష్పక్షపాత విచారణ చేపట్టాలి.బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.బాధిత విద్యార్థినికి మెరుగైన వైద్యంతో పాటు మానసిక మార్గదర్శకం అందించాలి.గురుకులాల్లో విద్యార్థినుల భద్రత కోసం పటిష్ట పర్యవేక్షణ వ్యవస్థ, ప్రత్యేక ఫిర్యాదుల వ్యవస్థ ఏర్పాటు చేయాలి.గురుకుల కళాశాలలో విద్యార్థినికి భద్రత ఏదీ? అని ప్రశ్నిస్తూ, విద్యార్థినుల సంక్షేమం, మానసిక ఆరోగ్య పరిరక్షణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.

తీన్మార్ మల్లన్నకు బహిరంగ లేఖ

- **పున్న కైలాష్ నేతజానారెడ్డిపై వ్యాఖ్యలను ఖండించిన నల్గొండ డీసీసీ అధ్యక్షులు**



నల్గొండ, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి: సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి గారిపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన బహిరంగ లేఖ రాశారు.5 దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన జానారెడ్డి గారు అజాత శత్రువని, హత్యా రాజకీయాలకు దూరంగా ఉండి నల్లగొండను ఆదర్శ క్షేత్రంగా మలిచారని, నక్సల్స్ లొంగుబాటుకు కృషి చేసిన మానవతావాది అని అన్నారు. జిల్లా త్రాగు, సాగు నీటి కోసం పథకాలు తెచ్చిన అభివృద్ధి సారధి అని, తనలాంటి పేద బీసీ బిడ్డను డీసీసీ అధ్యక్షుడిని చేసిన బహుజన పక్షపాతి అని పేర్కొన్నారు.జానారెడ్డి గారిపై దుమ్మెత్తి పోస్తే సూర్యునిపై దుమ్ము పోసినట్లేనని, 24 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే పాదయాత్రలో నిరసన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, శాలిగౌరారం మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, వేముల గోపీనాథ్, మట్టపల్లి నాగరాజ్, జమ్మూ అశోక్, ఆకటి సైదులు, ఎండి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

- **డా. తిరుపతిధర్మపురి మండలంలో పంట క్షేత్రాల పరిశీలన**

జగిత్యాల, అక్టోబర్ 30 – సత్యనిష్ఠ ప్రతినిధి: వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలకు జాగ్రత్తలు చేపట్టేందుకు రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జగిత్యాల కోఆర్డినేటర్ డా. తిరుపతి సూచించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని పలు గ్రామాల్లో పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రాజ్



కుమార్ తో కలిసి పరిశీలించారు. తెగుళ్లు, చీడపీడల ఉధృతి రోజురోజుకు తీవ్రమవుతున్నా ఆందోళన అవసరం లేదని, ఆలస్యం చేయకుండా తగిన చర్యలు చేపడితే సరిపోతుందని రైతులకు సూచనలు చేశారు. ఇబ్బంది అనిపిస్తే తమను సంప్రదిస్తే క్షేత్ర పరిశీలన చేసి తగిన మార్గాలు చూపుతామన్నారు. ప్రస్తుత ఎల్ నినో నీటి ఎద్దడి పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా రబీలో ఆరుతడి పంటలు వేసుకోవాలని, పంట మార్పిడితో నేల సారం పెరుగుతుందని వ్యవసాయాధికారి రాజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాలు మరియు రైతు రాష్ట్ర నాయకులు వేముల విక్రమ్ రెడ్డి, రైతు ముఖ్య నాయకులు వేముల కరుణాకర్ రెడ్డి, ధర్మపురి పరాజిత స్వతంత్ర శాసనసభ అభ్యర్థి శేర్ల మహేందర్, రైతు నాయకుడు గంధం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

12వ బెటాలియన్ కబడ్డీ క్రీడాకారులకు సాధనకు అవకాశంఎంజీయూ ఇండోర్ స్టేడియం కల్పించినందుకు వర్సిటీకి కృతజ్ఞతలు



నల్గొండ, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంలో 12వ బెటాలియన్ కానిస్టేబుల్ కబడ్డీ క్రీడాకారులకు సాధన చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ అవకాశం కల్పించినందుకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి మరియు స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ మద్దిలేటిలకు బెటాలియన్ కమాండర్ వెంకన్న, ఆర్.ఐ. సయ్యద్ రఫీ మరియు కబడ్డీ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.



చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- **ఎస్సీ డిపార్ట్మెంట్ తరఫున నల్గొండ నుండి 50 మందితో బస్సు ప్రారంభం**

నల్గొండ, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ ప్రతినిధి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఓ×= ప్రక్రియ ద్వారా ఓటు చోరీకి పాల్పడుతోందని, దీనికి సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీలను గద్దె దించే ప్రయత్నంలో భాగంగా నవంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు దేశం నలుమూలల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రానున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి, ముఖ్యంగా నల్గొండ జిల్లా నుండి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో భారీగా జనాలను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా నుండి 50 మందిని ఢిల్లీకి తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా చిట్యాల శ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి బస్సును నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బోడ స్వామి ప్రారంభించారు.